ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్స్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం, జనవరి 22, 2026 పేజీలు: 8

## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా

# పాటించాలి

### నిజామాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క

సురక్షితంగా చేరుకోవడం కార్యక్రమంలో బైక్ ర్యాలీ
జాగిర్యాల్ ఎక్స్‌రోడ్ నుంచి బడా భీమ్గల్ రోడ్ వరకు నిర్వహణ




2 లో

## ఫోన్ చేస్తే ఇంటి వద్దకే పోలీస్.. బాధితుల నివాసం వద్దే

# ఎఫ్ఐఆర్ నమోదు

### దోమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




కామారెడ్డి ప్రతినిధి జనవరి 21. (ప్రజాజ్యోతి)
బుధవారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, దోమకొండ పోలీస్ స్టేషన్?ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన ముందుగా స్టేషన్ రోల్ కాల్?ను స్వయంగా పరిశీలించి, సిబ్బంది హాజరు, విధుల్లో పాటించాల్సిన క్రమశిక్షణ మరియు సమయపాలనపై అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతిరోజూ తాను టెలి-కాన్ఫరెన్స్ ద్వారా అందిస్తున్న సూచనలు -మిగతా 2లో..

## జర్నలిస్టుల ముసుగులో

# సెటిల్మెంట్‌లు



- -ఆర్టిఐ అడ్డుగా పెట్టుకొని సొమ్ము చేసుకుంటున్న వైనం
- -అవినీతి అక్రమాలు పత్రికలలో రాసేది జర్నలిస్టులు
- - అవినీతి అక్రమాలకు అడ్డుకట్టగా రిపోర్టర్ లు
- - యాస ప్రయాసలకు ఒడిగి వార్త సేకరణ బెదిరింపులకు భయపడక..?
- - నిజాన్ని నిప్పులా వెలికి తీయాలన్నా తాపత్రయం
- - ఇది నిజమైన జర్నలిస్ట్ ప్రయత్నం

**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి)**
జర్నలిస్టు అనే మేధావి ఎన్నో యాసప్రాయాసాలకు ఒదిగి, ఎన్నో రకాల ఒత్తిడిలకు గురవుతూ సమస్యను కొలిక్కి తెచ్చే దిశగా ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి మధ్య వారధిగా అదేవిధంగా ప్రజలకు,అధి కారులకు,ప్రజా ప్రతినిధులకు వారధిగా సయోధ్య సమస్యలను,వారి నైపుణ్యాలను,గొప్పతనాలను, అనుభవాలను, జరిగిన సమస్యలను, భవిష్యత్తు కొరకు భావితరాల బాగు కోసం అనేక విధాలుగా ఒత్తిడిలకు గురై వార్త సేకరించడం విలేకరి బాధ్యతగా భావించి వార్తలు స్వీకరించి, సేకరించిన వార్త , ప్రచురించి ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం జర్నలిస్టు బాధ్యతగా రాస్తాడు. ఇంత వరకు సమంజసమే అయితే ఈమధ్య కాలంలో కొందరు దళారులు వక్రబుద్ధితో,నకిలీ రిపోర్టర్లు

-మిగతా 2లో..

# జర్నలిస్టుల ముసుగులో సెటిల్మెంట్‌లు

మరియు సెటిల్మెంట్ ఒప్పందాలతో కూడిన అవినీతి మరియు దోపిడీలకు గురి చేస్తున్న కొందరు పుణ్యమూర్తులు. వాస్తవంగా పథకాలను వార్తాపత్రిక కథనం యొక్కప్రజా ప్రయోజనాల కోసం నివేదించడం కంటే ఆర్థిక పరిష్కారాల కోసం అధికారుల పై ఫిర్యాదులు చేయడానికి కొందరు వ్యక్తులు అక్రమ దారులకు పాల్పడుతున్నారు.

ఈ అక్రమ దోపిడీ కార్యకలాపాలలో రాజకీయ నాయకులు,నకిలీ విలేకరులు,ఇతర రంగాలలో ఆరి తేరిన సెటిల్మెంట్ బ్యాచుల వ్యక్తుల పై అధికారులు చర్యలు తీసుకోవాలని జర్నలిజంలో పారదర్శకత, సమగ్రతను బట్టి అవసరాన్నివార్తా పత్రికలలో అవినీతి

అక్రమాలను జర్నలిస్టులు వ్రాస్తారు.మరి కొందరు ఫిర్యాదులు చేసి వాటిని పరిష్కరిస్తారు. మరి కొంతమంది.వార్తాపత్రికల నివేదికల ఆధారంగా అదును చేసుకుని అక్రమంగా ఫిర్యాదులు దాఖలు చేసి పరిష్కారాలు చేసుకుంటున్నారు. అనే విమర్శలు వెల్లి వెతుతున్నాయి. ఇలాంటి వక్రబుద్ధి గల కొంతమంది వ్యక్తులు డబ్బు సంపాదించడానికి ఫిర్యాదులు దాఖలు చేయడాన్ని ఒక వృత్తిగా ఎంచుకుంటారని వినికిడి..? రాజకీయ నాయకుల బినామీలు, తొత్తులు ,నకిలీ విలేకరులు కొంత మంది దళారులు, సెటిల్మెంట్, రాజకీయ కోణం లో ఆరితేరినవారు. కూడా అక్రమ వసూళ్లలో పాల్గొన్నారని ఆరోపణలు వస్తున్నాయని సమాచారం? ఏదైనా ఒక సందర్భంలో సమస్య పై

వార్తా పత్రికలలో ప్రస్తావించబడిన అవినీతికి సంబంధించి విషయంపై (ఆర్.టి.ఐ) సమాచార హక్కు చట్టం ఆధారంగా ఫిర్యాదులు దాఖలు చేయడం కేవలం పరిష్కారాల కోసమేనా?

యూనియన్లు, సంఘాల ముసుగులో చేసే ఫిర్యాదులు కేవలం వసూళ్ల కోసమేనా? ఒక రిపోర్టర్ సాక్ష్యాలను సేకరించడానికి కష్టపడి పనిచేస్తాడు, అధికారులను సందర్శిస్తాడు మరియు అవినీతిని వెలుగులోకి తెస్తాడు, కానీ కొంతమంది. అవినీతిపరులు అదునుగా చేసుకొని దీనిని బ్రహ్మాస్త్రంగా ఉపయోగించుకుని అక్రమంగా సంపాదించుకుంటున్నారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వార్తా నివేదికల పేరుతో ఫిర్యాదులు దాఖలు చేయడం ద్వారా వారు దోపిడీ కి వెనుకాడడం లేదు.ఒక రిపోర్టర్ వార్తలు రాస్తుండగా, మరికొందరు దానిని అక్రమ సంపాదనకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అవినీతి గురించి రాయడం బాధ్యతాయుతమైన వృత్తి మరియు కష్టమైన పని, కానీ ఇటీవలి సంఘటనలు ఇట్టి విషయంపై నానా రకాల అస్పష్టత తో కూడిన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఒక వ్యక్తి కథ రాస్తుండగా, మరొకరు ఆ కథనాల ఆధారంగా ఫిర్యాదులు దాఖలు చేసి సంబంధిత వ్యక్తులతో పరిష్కారం చూపుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ ప్రక్రియ ఒక క్రమబద్ధమైన సెటిల్మెంట్ లాగా నడుస్తున్నట్లు సమాచారం.తీవ్రమైన ఆరోపణలతో కథనాన్ని ప్రచురించడం,అదే అంశం పై వెంటనే ఫిర్యాదు చేయడం, చివరకు సమస్య పరిష్కారం పేరుతో ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం వంటి సంఘటనలు ఇటీవల పెరిగాయి. అవినీతిని వెలుగులోకి తెచ్చే విలేకరులు కనుమరుగవుతున్నారు. ఆ నివేదికలను దోపిడీకి ఉపయోగించే వారు రోజురోజుకు పెరుగుతున్నారు.ఇలా పోను పోను జర్నలిజం మచ్చుల మిగిలిపోతుంది. అంతేకాదు సొమ్మొకడిది సోకొక్కరిది అనే నానుడి నిజమయ్యే అవకాశం కూడా లేకపోలేదు. క్షుణ్ణంగా పరిశీలించి పరిశోధించి సమస్యను వెలికితీస్తూ సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నించే మంచి జర్నలిస్టుకు విలువ లేకుండా చేస్తున్న కొందరు? దాన్ని అదునుగా చేసుకొని అక్రమ మార్గాల ద్వారా అధికారులను గాని, సంస్థలను కానీ, ప్రభుత్వ, ప్రభుత్వవేతర వారిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుకున్నాయి.ఇది ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

### ఫోన్ చేస్తే ఇంటి వద్దకే పోలీస్.. బాధితుల నివాసం వద్దే

## ఎఫ్ఐఆర్ నమోదు

మరియు మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏ మేరకు అర్థమవుతున్నాయో వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్?కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని, విధుల పట్ల అంకితభావంతో ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ --- తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు ఈ నూతన కార్యాచరణను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ఇకపై పోలీస్ స్టేషన్?కు రాలేని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బాధితుల వద్దకే పోలీసులు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడి నుంచే కేసు నమోదు చేసి భరోసా కల్పిస్తారని తెలిపారు.ఈ విధానం ముఖ్యంగా శారీరక దాడులు, అట్రాసిటీ నిరోధక చట్టం కేసులు, బాల్య వివాహాలు, ర్యాగింగ్, మైనర్ వేదింపులు, గృహహింస వంటి కేసుల్లో బాధితులకు ఎంతో సహాయపడుతుందని అన్నారు. ఫోన్ కాల్?, ఆన్?లైన్ అభ్యర్థన లేదా ఇతర మార్గాల ద్వారా సమాచారం అందగానే సంబంధిత పోలీస్ సిబ్బంది బాధితుల నివాసానికి చేరుకుని ఫిర్యాదు నమోదు చేస్తారని తెలిపారు.ఈ సేవల ద్వారా ఫిర్యాదుల నమోదు మరింత వేగవంతమవడంతో పాటు పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.అనంతరం, జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లాలోని అధికారులందరితో జిల్లా ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నూతన కార్యాచరణ అమలుపై పటిష్టమైన దిశానిర్దేశం చేశారు. బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించడంలో అధికారులు మరియు సిబ్బంది పాటించాల్సిన బాధ్యతలను, విధివిధానాలను వారికి సమగ్రంగా వివరించారు. క్షేత్రస్థాయిలో ఈ విధానం విజయవంతం కావాలని, తద్వారా సామాన్య ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులకు పోలీస్ సేవలపై మరింత నమ్మకం కలిగించాలని అధికారులను ఆదేశించారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.**

**రెంజల్, జనవరి 21( ప్రజాజ్యోతి):**

నిరుపేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో రెంజల్ మండలానికి సంబంధించినటువంటి 126 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పేద యువతుల వివాహాలకు కల్యాణ లక్ష్మి గొప్ప పథకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు శాలువాతో ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బయిన్ హందన్, ఎంపీడీఓ కమలాకర్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, సీనియర్ నాయకులు జావిదోద్దిన్, సాయి రెడ్డి, సురేందర్ గౌడ్, రాజు, నర్సన్న,ఉబెద్, శ్రీకాంత్, రవి, వినోద్, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

నిజామాబాద్ రూరల్, జనవరి 21 (ప్రజాజ్యోతి):

రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సురక్షితంగా చేరుకోవడం' కార్యక్రమంలో భాగంగా జాగిర్యాల్ ఎక్స్ రోడ్ నుంచి బడా భీమ్గల్ రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నిజామాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, వాహనదారులు మరియు ప్రజలు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం అనివార్యమని, డ్రంకెన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ కాంగ్రెస్ ఇన్?చార్జ్ సునీల్ కుమార్ రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, భీంగల్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, అనిల్ రెడ్డి, రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీలో వాహనదారులు సహా సుమారు 200 మంది పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన వ్యక్తం చేశారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శ్రీమంతాలు.



**బోధన్ జనవరి 21(ప్రజాజ్యోతి)**

ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాణాకలాన్ గ్రామ సర్పంచ్ గెంటే అలేఖ్య తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గెంటే అలేఖ్య మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అలేఖ్య ను అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గోదావరి,రమ,శ్యామల, ఆశా కార్యకర్తలు,మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.

బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అనుమతితో నవీపేట్ దర్యాపూర్ నుంచి తాడ్ బిలోలి కెనాల్ వరకు రూ.9 కోట్ల వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను రాంపూర్ గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల కమలాకర్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయని, రైతులకు పంటల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని వారు తెలిపారు. ఈ రోడ్డు వల్ల గ్రామాల మధ్య అనుసంధానం బలపడటంతో పాటు వ్యవసాయోత్పత్తులకు మార్కెట్ సౌకర్యం మెరుగవుతుందని పేర్కొన్నారు. ఈ రోడ్డు పనులు గత ఏడాది అక్టోబర్ మాసంలో ప్రారంభమవ్వగా, డిసెంబర్ నాటికి రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యాయని తెలిపారు. అనంతరం డంబార్ వేసి బీటీ రోడ్డు పనులను పూర్తి చేయడానికి స్థానిక సర్పంచ్ కమలాకర్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో అనుమతి పొందడంతో ముహూర్తం చేసి పనులను ప్రారంభించారని వివరించారు అలాగే ఈ రోడ్డు పనులకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కమలాకర్?కు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, అవినేని రవి కిరణ్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తాను : గాజుల రాజేశ్వర్

**బాన్సువాడ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ బరిలో గాజుల రాజేశ్వర్**



**బాన్సువాడ ఆర్ సి జనవరి 21(ప్రజా జ్యోతి)**

బాన్సువాడ మున్సిపాలిటీ మూడవ వార్డ్ కౌన్సిలర్ గా గాజుల రాజేశ్వర్ ఉండాలని ప్రజలే స్వయంగా కోరుకుంటుండటం ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది. అన్ని వర్గాల ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, సమస్యలపై వెంటనే స్పందించే స్వభావమే ఆయనకు ప్రధాన ఓటు బ్యాంక్?గా మారింది. ఈ సందర్భంగా గాజుల రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడం తన జీవితంలో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. యువతగా రాజకీయ రంగంలోకి వచ్చి ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగాలనుకుంటున్నానని, తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి వంటి ప్రముఖ నాయకుల మద్దతుతో బాన్సువాడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి, కామారెడ్డి జిల్లాలోనే తొలి స్థానం సాధించే మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని గాజుల రాజేశ్వర్ ధీమా వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

# మండల కేంద్రంలో ఉచిత పశువైద్య శిబిరం

**సర్పంచ్ బండి ప్రవీణ్**



**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్ఆధ్వర్యంలో సదాశివనగర్ మార్కెట్ కమిటీ వారు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి రావు ఫ్,గ్రామ ఉప సర్పంచ్ నవీన్, ఏఎంసి డైరెక్టర్ లు, మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ అమ్ముల పశుపతి, మండల పశు వైద్య అధికారి రాంచందర్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నామాల రవి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, పాడి రైతులు, గొర్రెల పెంపకం దారులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు పాడి రైతులకు అందుబాటులో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం వలన పాడి రైతులకు ఎంతో మేలు చేసి వాళ్ల అభివృద్ధికి తోడ్పాటు గా సహాయ సహకారాలు అందించాలని గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ అన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు





## వైభవంగా కలశ యాత్ర.. విగ్రహాల ఊరేగింపు

**గాంధారి, జనవరి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని నారాయణగిరి వద్ద కొలువైన శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లి పద్మశాలి సంఘ భవనానికి చేరవేశారు. అనంతరం మహిళలు కలశాలతో ఊరేగింపుగా బయలుదేరి నారాయణగిరి వద్దనున్న శ్రీ మార్కండేయ మందిరం వరకు కాలినడకన చేరుకున్నారు. ఊరేగింపు సందర్భంగా తీసుకువచ్చిన పుణ్యజలాలతో శ్రీ మార్కండేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డీజే చప్పుళ్ల మధ్య “శివోహం” నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. అభిషేక కార్యక్రమం అనంతరం ఉత్సవ విగ్రహాలకు ఉయ్యాల సేవను భక్తులు భక్తిభావంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి హరలే తానాజీ రావు, పోలీస్ శాఖ సిబ్బంది, మండల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర?స్ పార్టీల నాయకులు, విడిసి కమిటీ సభ్యులు, పద్మశాలి కులబాంధవులుతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.



# ఐకెపి ఆధ్వర్యంలో పాలకవర్గానికి సన్మానం



**రామారెడ్డి జనవరి 21 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం గోకుల్ తండా గ్రామ నూతన పాలకవర్గం ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ కేతావత్ మోహన్, ఉప సర్పంచ్ మెగావత్ మంజుల, వార్డు మెంబర్లు బాదావత్ రమేష్, భగవత్ సాంకు భాయ్, కాట్రోత్ రవి, బాదావత్ సునీత, లను బుధవారం గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమం లో సిసి అబ్బ లింగం, వివో ఏ అమీనా, గ్రామ సంఘం అధ్యక్షురాలు బాధవత్ భారతి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం పై డిఎల్పిఓ విచారణ

**బాన్సువాడ ఆర్ సి జనవరి 21 ( ప్రజా జ్యోతి)**

బీర్కూరు మండలంలోని చించోల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పెరిక అంబయ్య, గ్రామ పంచాయితీ నిధులను దుర్వినియం చేశారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందినఅమ్ముల కిషన్ ఇటీవల జిల్లా కలెక్టర్, డీపీఓ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాన్సువాడ డిఎల్పిఓ ప్రసాద్ రావు చించేల్లి గ్రామానికి వచ్చి మాజీ సర్పంచి అంబయ్యనీ, అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీనును విచారించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి వివరాలు తెలియజేస్తానని తెలిపారు.



# రెండేళ్లలో కామారెడ్డిలో తట్టెడు మట్టి కూడా తీయలేదు

**మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్**




**కామారెడ్డి టౌన్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రెండేళ్లలో కాంగ్రెస్?, బీజేపీ నాయకులు కామారెడ్డిలో గంపెడు మట్టి కూడా తీయలేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్? విమర్శించారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీలో సలహాదారుగా కొనసాగుతున్న షబ్బీర్ అలీ , ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి రెండేళ్ల కాలంలో కామారెడ్డిలో తట్టెడు మట్టి కూడా తీయలేదని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ విమర్శించారు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ శివారులో బుధవారం బృందావన్ గార్డెన్?లో బీఆర?స్ కార్యకర్తలతో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్? మాట్లాడుతూ.. రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో సంక్షేమ ఫలాలు అందాయని వివరించారు. ఓట్లు వేయించుకుని గద్దమీద కూర్చున్నారని విమర్శించారు. సీఎం స్థాయిలో ఉండి తెలంగాణ తెచ్చిన గులాబీ జెండా గద్దె కూల్చాలని చెబుతున్నారని, ఒక సీఎం మాట్లాడే మాటనేనా అని ప్రశ్నించారు. దమ్మొంటే జెండా గద్దెపై చేయి వేసి చూడాలని, తర్వాత ఏం జరుగుతుందో చూపిస్తామని సవాల్ చేశారు. పదేళ్లలో తాము ఇదేవిధంగా ఆలోచిస్తే సీఎం ఎక్కడ ఉండేవాడని నిలదీశారు. బీఆర?స్ పార్టీ జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. వినాయక చవితి రోజు వరదలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, సీఎం వస్తే రూ. కోట్లు ఇచ్చి ఆదుకుంటారని ఆశించామన్నారు. నాలుగు నెలలైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని, ఇక్కడి ప్రజలపై సీఎంకు ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. 15 రోజులలో మీటింగ్ పెడతా అని పత్తా లేకుండా పోయారని విమర్శించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం: డోంగ్లిలో విద్యార్థులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ





**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి జనవరి, 21**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో డోంగ్లి జిల్లా పరిషత్ పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఉదయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ప్రాథమిక రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని వివరించారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు.అనంతరం సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి మధుకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు





**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 21**

బీబీపేట మండలంలో పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో బుధవారం మార్కండేయ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఉదయం 7.00 గంటలకు జలాశయం నుండి జలంను కలశాలలో తీసుకొని ప్రధాన వీధుల గుండా కలశ యాత్రను నిర్వహించారు. అనంతరం 8 గంటల 30 నిమిషాలకు కలశాలతో తెచ్చిన జలంతో మార్కండేయ స్వామికి అభిషేకం చేయడం జరిగింది. అనంతరం 9:30 నిమిషాలకు నవగ్రహ పూజ మరియు 10 గంటల 30 నిమిషాలకు అష్టదిక్ పాలకుల పూజలు చేయడం జరిగింది. అనంతరం 11:30 నిమిషాలకు మహా యజ్ఞం చేయడం జరిగింది. మరియు మధ్యాహ్నం ఒకటి గంటలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిబిపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి,ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, సెక్రటరీ రమేష్ కుమార్, మరియు వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మార్కండేయ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మరియు పద్మశాలి సంఘ సభ్యులు పద్మశాలి మహిళా సోదరీమణులు, మరియు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల పెద్దలు బిబిపేట మండల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్గొండలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి

**రాజంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు సంగమేశ్వర్, భాస్కర్, గ్రామ కార్యదర్శి లక్ష్మన్?తో కలిసి ప్రతి వాడ వాడ తిరుగుతూ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. గ్రామంలో డ్రైనేజీలు, చెత్తాచెదారం తొలగింపు, రహదారుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలా చేస్తే రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అలాగే త్రాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీటిని వృధా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం పూట అనవసరంగా మోటార్లు వేసి నీటిని వృథా చేయవద్దని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.



# ప్రజాజ్యోతి" క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ ఆంజనేయులు

**గాంధారి జనవరి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో బుధవారం రోజు ప్రజాజ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గాంధారి ఎస్. ఐ ఆంజనేయులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాజ్యోతి పత్రిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సామాన్యుల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రను పోషిస్తున్నదని ప్రశంసించారు.సమాజ హితానికి అనుగుణంగా నిజాయితీగల వార్తలను అందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ప్రజాజ్యోతి కీలకంగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వరకు చేరడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజాజ్యోతి పత్రిక మరింత ప్రజాసేవతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏ. ఎస్ ఐ ప్రకాష్ ,ప్రజాజ్యోతి విలేకర్ రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్ష



**ఎల్లారెడ్డి, జనవరి -21 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో మండల స్థాయి పదో తరగతి విద్యార్థులకు సోషల్? ఫోరం అధ్వర్యంలో టాలెంట్? పరీక్షలను నిర్వహిస్తున్నట్లు మండల సోషల్ ఫోరం ఇంచార్జ్ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి చదివే విద్యార్థులు సుమారు 50 మంది ఈ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. సోషల్? టాలెంట్? పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల స్థాయిలో బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల ఫిబ్రవరి 2వ తేదీన కామారెడ్డి జిల్లాలో నిర్వహించే సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్షకు హాజరవుతారని వారు తెలిపారు. సోషల్ టాలెంట్ పరీక్షలు ఉత్తమ కనబడుచిన విద్యార్థులు తెలుగు మీడియంలో నందిని, మేనక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచాపూర్, అజయ్ కుమార్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి, ఇంగ్లీష్ మీడియంలో వంశి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచాపూర్, అక్షయ లహరిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నసాగర్, అదేవిధంగా ఆదర్శ పాఠశాల నుంచి శ్రీజ సమిత, మౌనికలను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

# ఇందిర మహిళ శక్తి చీరలు పంపిణీ



**ఎల్లారెడ్డి, జనవరి- 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిర మహిళా శక్తి చీరలను పట్టణంలోని వివిధ వార్డుల్లో అధికారులు చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు 1వ వార్డులో వార్డ్ ఆఫీసర్ సూర్యవర్ధన్, బిల్ కలెక్టర్ బాలరాజు, ఆర్.పి. స్వాతి మునిసిపల్ సిబ్బంది కలిసి అర్హులైన ఆడపడుచులందరికీ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థులు

**గాంధారి, జనవరి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని తిర్మన్?పల్లిలో నిర్వహించిన అండర్--14 బాలబాలికల రగ్బీ సెలెక్షన్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సెలెక్షన్?లలో కె. దీప్తి, సిహెచ్. అస్మిత, కె. నిషిత, ఎస్. భాగ్యరేఖ, ఎస్. కె. శిరీన్, పి. గోవర్దన్ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్?లో జరగనున్న రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యార్థులు పాల్గొననున్నట్లు చెప్పారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాలరాజు, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు హర్షధ్వానాలతో అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మంచి రవి

**కామారెడ్డి టౌన్ జనవరి21 ప్రజా జ్యోతి**

9సార్లు హౌసింగ్ బోర్డ్ ఆర్యవైశ్య సంగం అధ్యక్షునిగా ఏకగ్రీవం ఎన్నికైనారు...
అందరివాడు మంచి రవి...
మంచికి మారుపేరు మంచి రవి...

కామారెడ్డి పట్టణ కేంద్రంలో కింగ్ ఫంక్షనల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచి రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచి రవి మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి నావంతు సేవ చేయాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరాను అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని మరియు రాబోయే రోజుల్లో హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అందరి సహకారంతో హౌసింగ్ బోర్డ్ కాలనీ కామారెడ్డి లో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా మాజీ కౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్ రావు సహాయసహకారాలు మరియు అభివృద్ధి చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజామాజీకౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్ రావు.ముప్పరపుఆనంద్. మాజీ సర్పంచ్ నిట్టువెంకట్రావు. ముధం నవీన్



కుమార్. పిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## నేరల్ తండలో విద్యార్థులు ప్రజాప్రతినిధులకు సన్మానం



**గాంధారి, జనవరి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని నేరల్ తండ గ్రామంలో బుధవారం స్థానిక పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బస్సి రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, వార్డు సభ్యుడు బస్సి ఇందల్ సింగ్?లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవులా, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, కాసినాథ్, దేవిక, నందిని, సూర్యచరణశ్రీ, నిరోషా, రవికాంత్?లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 21**



జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా భిక్నూర్ టోల్ గేట్ వారి సహకారంతో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు రక్తదాన శిబిరాన్ని భిక్నూర్ టోల్ గేట్ వద్ద నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ రక్తదాన శిబిరానికి యువత ముందుకు రావాలని రక్తదానం తోటి వారి ప్రాణాలను కాపాడమే కాకుండా రక్తదానం చేసే వారికి గుండె సంబంధిత వ్యాధులు క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. రక్త దానం చేసిన రక్తదాతకు ప్రశంస పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

### ఎంపీడీవో తహేరా బేగం



**ఎల్లారెడ్డి, జనవరి -21 (ప్రజా జ్యోతి)**

గ్రామీణ స్థాయిలోని క్రీడల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని ఎల్లారెడ్డి ఎంపీడీవో తహేరా బేగం పేర్కొన్నారు. బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్, మాచపూర్ గ్రామలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలను ప్రారంభించిన గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మండస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎదిగేందుకు ఈ పోటీలు ఒక గొప్ప అవకాశమని ఈ అవకాశాన్ని స్వధినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ఆడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకర్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు రాణించాలని ఆమె తెలిపారు. విద్యార్థులు క్రీడస్ఫూర్తిని చాటాలని కోరారు. ఎంపీఓ ప్రకాష్ పీడీఈలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీఓ.

**నాగిరెడ్డిపేట్,జనవరి21(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ పర్యటించారు.ముందుగా ఆయన బొల్లారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, తదితర పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ని ఆరోగ్య ఉపకేంద్రం సందర్శించి రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని కోరారు.అనంతరం జప్తి జానకంపల్లి గ్రామ పంచాయతీలో పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు.అలాగే పల్లె ప్రకృతి వనం కూడా పరిశీలించారు.గ్రామానికి అంగన్ వాడి కేంద్ర భవన నిర్మాణానికి స్థలం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రభుగౌడ్, వర్షిణీ పంచాయతి కార్యదర్శులు సంతోష్, శంకర్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## మార్కండేయ స్వామి జయంతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, జనవరి-21(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గముఖ్య అతిథిగా పాల్గొని మార్కండేయ స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.అనంతరం పద్మశాలి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం రూ.5 లక్షల నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని అందజేయాలని, అలాగే ఎల్లారెడ్డి పట్టణంలో మార్కండేయ స్వామి ఆలయ నిర్మాణానికి అనువైన భూమిని కేటాయించాలని కలెక్టర్ కు కోరుతూ వినతిపత్రం అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, నాగం గోపికృష్ణ, కురుమ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికను పరిశీలించిన అధికారులు

**నాగిరెడ్డిపేట్,జనవరి21(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని చిన్న ఆత్మకూర్ గ్రామంలో స్మశాన వాటికను బుధవారం ఆరచవతీతీచ మహమ్మద్ సందర్శించి పరిశీలించారు. గ్రామంలో గల బీసీ స్మశాన వాటిక స్థలం సుమారు రెండు ఎకరాల నాలుగు గుంటలు ఉండగా ఈ భూమి ఆక్రమణకు గురైందని,దాని చుట్టూ గల అసైన్డ్ భూమిలో ముగ్గురు రైతులు ఆక్రమించి ఆ స్థలంలో పొలాలను ఏర్పాటు చేసి వ్యవసాయం చేస్తున్నారని వారికి నోటీసులు జారీచేసి సర్వే చేసి వాటి హద్దులను గుర్తించి రోడ్డును ఏర్పాటు చేస్తామని అన్నారు.ఆరచవతీతీచ వెంట మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గ్రామా నాయకులు తదితరులు ఉన్నారు.



## అటవీలో వన్యప్రాణుల గణన చేపట్టిన అధికారులు

**నాగిరెడ్డిపేట్,జనవరి21(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ అటవీ రేంజ్ పరిధిలో బుధవారం వన్యప్రాణుల గణన చేపట్టినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వాసుదేవరావు తెలిపారు.జాతీయ పులుల గణన కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలో గల ధర్మారెడ్డి రేంజ్ పరిధిలో గల మాంసాహార జంతువులు,శాఖాహార జంతువుల గణనను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ గణనను జాతీయ స్థాయిలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఆరు రోజులపాటు అటవిలో వన్యప్రాణుల పాదముద్రలు,ఆనవాళ్లు గుర్తించి నమోదు చేస్తామ న్నారు.ఈ గణనలో అటవీ శాఖ సిబ్బందితో పాటు ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు.వారి వెంట సిబ్బంది రవికుమార్,విద్యార్థులు ఉన్నారు.



# రోడ్డు భద్రత ప్రజల్లో అవగాహన

ధర్పల్లి :జనవరి /21 (ప్రజా జ్యోతి)

అరివే అలైవ్అనేది తెలంగాణ రాష్ట్ర పోలీస్, ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో ఈ నెల 13నుండి 24 వరకు నిర్వహించబడుతున్న ముఖ్యమైన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం. రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం దృష్ట్యా ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహన నడకపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. రోడ్లపై ప్రమాదాలను తగ్గించడం, సురక్షిత వాహనాలను నడిపేలాగా ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దాంట్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడపవద్దు.టాఫిక్ నియమాలు పాటించండి - అవి ప్రాణాలను కాపాడతాయి.ద్విచక్ర వాహనాల దారులు ఎప్పుడూ హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాలు ఆపై చక్రాలు ఉన్న వాహనాలు నడిపేవారు సీట్?బెల్ట్ ధరించాలి.వాహనాలు నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. అతివేగం, అజాగ్రత్త నడపవద్దు అలా నడిపితే చాలా ప్రమాదకరం. మీకే కాకుండా మీ ఎదుటివారికి నష్టం జరుగుతుందిపాదచారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.తప్పు మార్గాల్లో వాహనం నడపవద్దు. రోడ్ భద్రత అందరి



బాధ్యత. మనమంతా కలిసి నియమాలు పాటిస్తే, ప్రమాదాలు తగ్గి, అనేక ప్రాణాలు కాపాడబడతాయి.

ఈ కార్యక్రమంలో ధర్పల్లి సిఐ బిక్షపతి, ఎస్సై శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, చెలిమెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సిరికొండలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు



**నిజామాబాదు రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం పద్మశాలి వంశస్థుల కులదైవమైన శ్రీ మార్కండేయ మహర్షి జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దాసరి మారుతి మాట్లాడుతూ, పద్మశాలి వంశానికి ఆద్యపురుషుడైన మార్కండేయ మహర్షి ధర్మం, సత్యం, సేవాభావానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి పద్మశాలి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘ బలోపేతం, ఐక్యతతోనే సమాజానికి గుర్తింపు లభిస్తుందన్నారు.



ఉపాధ్యక్షుడు లోకం ఆనంద్ మాట్లాడుతూ, మార్కండేయ మహర్షి ఆశయాలను యువతకు చేరవేసి, వారి జీవితాల్లో ఆచరణలో పెట్టేలా సంఘం కృషి చేయాలన్నారు. సంప్రదాయ విలువలు, సంస్కృతి పరిరక్షణలో పద్మశాలి సంఘం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, భవిష్యత్తులో పద్మశాలి సమాజానికి సంబంధించిన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక చైతన్యం దిశగా సంఘం ముందడుగు వేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సతీష్, దేవయ్య, గోవర్ధన్లతో పాటు పలువురు పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొని మార్కండేయ మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. వేడుకలు భక్తి, ఐక్యత, ఉత్సాహ వాతావరణంలో కొనసాగాయి.

# ముచ్చర్ల సత్తెన్న 93వ జయంతి సందర్భంగా ధిక్కార దినోత్సవం.

**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)**



ఎడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ లిబరేషన్ ఫ్రంట్ (టీఎల్?ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేశ్ మహాజన్ ఆధ్వర్యంలో తెలంగాణ వైతాళికుడు, దార్శనికుడు, తొలి మలి దశ తెలంగాణ ఉద్యమాల సాక్షి, మాజీ మంత్రి స్వర్గీయ ముచ్చర్ల సత్యనారాయణ (సత్తెన్న) 93వ జయంతిని పురస్కరించుకొని ధిక్కార దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల సత్తెన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డల్లా సురేశ్ మహాజన్ మాట్లాడుతూ 1952 నుంచే ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన తొలి ఉద్యమకారుడు ముచ్చర్ల సత్తెన్న అని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలంగాణను విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ 'ఇడ్లీ--సాంబార్ వెళ్లిపోండి' ఉద్యమం, ఉద్యోగాల దోపిడీకి వ్యతిరేకంగా 'నాన్ ముల్కీ వెళ్లిపోండి' ఉద్యమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద కేసులు పెట్టినా వెనకడుగు వేయకుండా పోరాడిన ధిక్కార స్వరం సత్తెన్న అని అన్నారు. తన రచనలు, కవితలు, పాటలు, ప్రత్యక్ష ఉద్యమాల ద్వారా తెలంగాణ హక్కుల కోసం నిరంతరం పోరాడారని, ప్రత్యేక తెలంగాణ కోసం 'జై తెలంగాణ' పత్రికను నడిపిన గొప్ప ఉద్యమకారుడని తెలిపారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ ఉద్యమ సంఘాలకు వెన్నంటి నిలిచారని పేర్కొన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ కావాలని, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా ముందుగానే హెచ్చరించిన దార్శనికుడు ముచ్చర్ల సత్తెన్న అని అన్నారు. ముచ్చర్ల సత్తెన్న వంటి నిఖార్సైన తెలంగాణ ఉద్యమకారుల చరిత్రను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆయన పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి ఉద్యమకారుల ఋణం తీర్చుకోవాలని టీఎల్?ఎఫ్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుడ్డ పోశెట్టి, మాజీ వార్డ్ సభ్యుడు అబ్బారెడ్డి, ఊరడి సాయి యాదవ్, ఆల్కే పోచయ్య, జితేందర్, కంటేడి గణేష్, మేదరి రాజు, కాశిగోళ్ల గంగాధర్, రొడ్డ శ్రీను, బొప్పురం అబ్బులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయం పీజీ, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్ష ఫీజుల తేదీల ప్రకటన

**నిజామాబాద్ రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ (థియరీ & ప్రాక్టికల్) మరియు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల (ఫిబ్రవరి--2026) పరీక్ష ఫీజుల తేదీలను విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం ప్రకటించింది.వర్తించే కోర్సులు:ఎం.ఏ., ఎం.ఎస్?డబ్ల్యూ., ఎం.కాం., ఎం.ఎస్?సీ., ఎంబీఏ., ఎంసీఏ., ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు (ఏపీఈ, పీసీహెచ్, ఐఎంబీఏ) అలాగే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు ఐఎంబీఏ ఏడవ సెమిస్టర్.

పరీక్ష ఫీజులు:పీజీ మొదటి సెమిస్టర్ (ఎం.ఏ.,ఎం.ఎస్?డబ్ల్యూ., ఎం.కాం., ఎం.ఎస్?సీ., ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ -- ఏపీఈ):పరీక్ష ఫీజు రూ.500, ప్రాసెసింగ్ ఫీ రూ.200ఎంబీఏ / ఐఎంబీఏ / ఎంసీఏ:పరీక్ష ఫీజు రూ.800, ప్రాసెసింగ్ ఫీ రూ.200ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు (పీసీహెచ్):పరీక్ష ఫీజు రూ.600, ప్రాసెసింగ్ ఫీ రూ.200 చెల్లింపు తేదీలు:అపరాధ రుసుము లేకుండా: 03-02-2026 వరకురూ.100 అపరాధ రుసుముతో: 07-02-2026 వరకుపూర్తి వివరాలు తెలంగాణ విశ్వవిద్యాలయ అధికారిక వెబ్?సైట్?లో అందుబాటులో ఉన్నాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె. సంపత్ కుమార్ తెలిపారు.

## గ్రామ స్థాయి క్రీడలు ప్రారంభం.





**కమ్మర్ పల్లి జనవరి 21, ప్రజా జ్యోతి**

సిఎం కప్ క్రిడలో భాగంగా కమ్మర్ పల్లి మండలం కొనసాంద్రం గ్రామం లోని జిల్లా పరిషత్తు పాఠశాల లో బుధవారం రోజున విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించరు. కోకో, కబడ్డీ నిర్వహించిన్నట్లు సర్పంచ్ బెజ్జోరా రాకేష్ తెలిపారు. వీటిలో గెలిచినా వాళ్ళు మండల స్థాయి కి వెళ్తారని అన్నారు.

## గడువు పొడిగించిన ప్రభుత్వం

### గురుకులాల డిసిఓ విజయ లలిత వెల్లడి

**ఇందల్వాయి జనవరి 21 (ప్రజా జ్యోతి న్యూస్)**

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో నూతన సంవత్సరం సీట్ల భర్తీకి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు తేదీని జనవరి 25 వరకు పొడిగించడం జరిగిందని డి సి ఓ విజయ లలిత తెలిపారు, ఈమేరకు ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు ఇదివరకు జనవరి 21 వరకు ఉన్న చివరి తేదీని ప్రభుత్వము జనవరి 25 వరకు పొడిగించినట్లుగా నిజామాబాద్ జిల్లా డిసిఓ జి, విజయ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అర్హత కలిగిన విద్యార్థులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ మేరకు విజయలలిత సూచించారు. పరీక్ష తేదీ ఫిబ్రవరి 22 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నము ఒకటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆమె వెంట కల్పన, నవనీత, తదితరులు ఉన్నారు



# సిరికొండలో మీ సేవ నిర్వాహకులతో తహసీల్దార్ రవీందర్ రావు ప్రత్యేక సమావేశం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ రవీందర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ రావు మాట్లాడుతూ, మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రతి దరఖాస్తుదారుని నుండి పూర్తి, సరైన సమాచారం సేకరించిన తర్వాతే దరఖాస్తులను ఆన్?లైన్?లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అప్లికేషన్?లో తప్పులు లేదా అసంపూర్ణ వివరాలు ఉంటే ప్రజలు అనవసర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని, అటువంటి సందర్భాల్లో నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే, ఆదాయ ధృవీకరణ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్లు జారీ విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే మీ సేవల ప్రధాన లక్ష్యమని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ గంగాధర్ మాట్లాడుతూ, మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ--ప్రజల మధ్య కీలక వారధిగా పనిచేస్తున్నాయని,



నిర్వాహకులుబాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న మీ సేవ నిర్వాహకులు తమకు ఎదురవుతున్న సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకున్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పరీక్షల భయం తొలగించే అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాల డ కళాశాలలో విద్యార్థుల్లో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి, వారిని మానసికంగా-విద్యాపరంగా సమర్థులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్త కోటగిరి గంగా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు విద్యార్థుల జీవితానికి అడ్డంకి కాదని, భవిష్యత్తును నిర్మించుకునే ఒక మంచి అవకాశమని తెలిపారు. పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో చదువుకుంటే ఏ పరీక్షనైనా సులభంగా ఎదుర్కొనవచ్చని వివరించారు. పరీక్ష భయం ఎలా ఏర్పడుతుందో, దానిని ఎలా నియంత్రించుకోవాలో ఉదాహరణలతో వివరించి విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. చదువును చివరి నిమిషానికి వాయిదా వేయకుండా రోజువారీ అధ్యయనానికి అలవాటు పడాలని, సమయపాలన పాటించాలని సూచించారు. అలాగే ప్రశ్నపత్రాన్ని ఎలా చదవాలి, సమాధానాలను ఎలా క్రమబద్ధంగా రాయాలి అనే అంశాలపై స్పష్టమైన సూచనలు అందించారు. పరీక్ష సమయంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, సానుకూల ఆలోచనలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ, స్పీకర్ మాటలతో తమలో ఉన్న పరీక్ష భయం గణనీయంగా తగ్గిందని, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి వారి సందేహాలను తీర్చడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యం : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం దూపల్లి గేటు వద్ద బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా "అరైవ్ -- అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బోధన్ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రతి వాహనా చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యువత రోడ్డు నియమాలు పాటించి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా పలువురు ద్విచక్ర వాహనాచోదకులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిగత భద్రతకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి, బోధన్, రెంజల్ ఎస్సైలు ముత్యాల రమా, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి, బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు, పీఈటీ ప్రసూన తో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన యువకులు పాల్గొన్నారు.



## రోల్ మోడల్ ఫర్ స్టూడెంట్స్



**ధర్పల్లి :జనవరి /21 (ప్రజా జ్యోతి)**
ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో ఈరోజు రోల్ మోడల్ ఫర్ స్టూడెంట్స్ అనే కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. అంతేకాకుండా వారిని ప్రస్తుత విద్యార్థులకు రోల్ మోడల్స్ గా పరిచయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సాయిరాం, అరవింద్, ప్రతాప్, ప్రణవి, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మంజీరా నదిలో అక్రమ ఇసుక తరలింపు.

**రెండు ఆటోలు, ట్రాక్టర్‌పై కేసు నమోదు.**

**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి).**
హున్స గ్రామ శివారులోని మంజీరా నదిలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఆటోలు మరియు ఒక ట్రాక్టర్?ను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. బుధవారం నిర్వహించిన తనిఖీల్లో అనుమతులు లేకుండా నది నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించడంతో వాహనాలను స్వాధీనం చేసుకొని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక తరలింపుపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. నదుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య.

**తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు.**

**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)**
సాలూర గ్రామానికి చెందిన బిళ్ల గౌతమి (22) మనస్తాపానికి గురై మంగళవారం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారరౌ గౌతమి తల్లి గంగామని ఇటీవల తన కూతురికి గ్రామానికి చెందిన యువకుడితో వివాహం నిశ్చయించి, ఏప్రిల్ 20, 2026 తేదీన వివాహం జరగనుందని నిర్ణయించారు. అయితే ఇంత తొందరగా పెళ్లి తేదీ ఖరారు చేయడంపై గౌతమి మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ నెల 20న తల్లి ఇంట్లో లేని సమయంలో గౌతమి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు. గౌతమి తండ్రి హన్మాండ్లు సుమారు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటి నుంచి తల్లి గంగామని, గౌతమి ఇద్దరే కలిసి నివాసం ఉంటున్నారు. తల్లిదండ్రులకు గౌతమి ఒక్కతే కూతురు. ఈ ఘటనపై గంగామని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

మెండోరా: జనవరి/21 (ప్రజా జ్యోతి)
మెండోరా మండల కేంద్రంలోని బుస్సాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి స్వామి వారికి ప్రత్యేక పూజలు భక్తి సంకీర్తనలతో నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు సర్పంచ్ నూతపల్లి శ్రీనివాస్. ఉప సర్పంచ్ సతీష్, వార్డ్ మెంబర్ మద్రి నరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు సిరిగిరి వినోద్, సంఘం సభ్యులు అల్లం నరసయ్య శివ,సిరిగిరి శ్రీధర్, ఈరవత్రి అంజయ్య, ఈరవత్రి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ మేడం ఇటు చూడండి.. ఎమ్మెల్యే సార్ జర పట్టించుకోండి

- విద్యార్థినీల కన్నీరు కనపడదేలా?
-చర్యలకు మీనవేషాలేలా
-రక్షణ కవచం ఎవరికోసం?
- విద్యార్థినిలు, తల్లితండ్రుల ఆవేదన





**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని బోధన్ బాలికల గురుకుల పాఠశాల వేదికగా విద్యార్థినిలపై జరుగుతున్న అరాచకాలు, వేధింపులపై ప్రభుత్వం నుంచి స్పందన కరువవ్వడం గమనార్హం. "అన్యాయం చేసేవాడి కంటే, దాన్ని చూస్తూ మౌనంగా ఉండేవాడు ఎక్కువ నేరస్తుడు" అన్న సామెత చందంగా, ఇంగ్లీష్ టీచర్ రజినీ ఆగడాలపై విద్యార్థినులు సాక్ష్యాధారాలతో సహా గళమెత్తినా, ఉన్నతాధికారులు మాత్రం ఆమెకు రక్షణ కవచంలా నిలవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. పక్షం రోజుల కిందట తమపై జరుగుతున్న భౌతిక, మానసిక వేధింపులు భరించలేక విద్యార్థినులు రోడ్డెక్కిన తరుణంలో, అకడమిక్ గైడెన్స్ అధికారి తారాసింగ్ ఇప్పటికే ఒక నివేదిక ఇచ్చారు. అయితే, ఆ నివేదికను బుట్టదాఖలు చేస్తూ, మళ్ళీ జోనల్-2 అధికారి వేణుగోపాల్ రెడ్డిని రంగంలోకి దించడం కేవలం 'పబ్బం గడుపుకోవడానికే' అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. విచారణల పేరిట కాలయాపన చేస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక ఉన్న ఆ 'అదృశ్య హస్తం' ఎవరిదనే సందేహాలు నిజామాబాద్ జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి.

మరో పక్షం రోజుల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉన్నాయని తెలిసి కూడా, అధికారులు విద్యార్థినులను పదే పదే ప్రశ్నిస్తూ వారిని మానసిక ఒత్తిడికి గురిచేయడం అత్యంత దారుణం. అసలు టీచర్ రజినిపై అంత మక్కువ అధికారులకు ఎందుకు? ఆమెపై చర్యలు తీసుకోవడానికి ముహూర్తం ఇంకా కుదరలేదా? అని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. పాఠశాలలో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయంటే, ఇదంతా భరించలేక అక్కడి ప్రిన్సిపాల్ ఏకంగా రెండు నెలల మెడికల్ లీవ్ పెట్టి వెళ్లిపోవడం అక్కడి వ్యవస్థ ఎంతగా కుప్పకూలిందో స్పష్టం చేస్తోంది. నిజాయితీగా పని చేసే అధికారులను పక్కనపెట్టి, వివాదాస్పద ఉపాధ్యాయురాలిని వెనకేసుకొస్తున్న వారు ఎవరో కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు నిగ్గుతేల్చాల్సి ఉంది. పేద విద్యార్థినుల సంక్షేమం కంటే ఒక ఉపాధ్యాయురాలి ప్రయోజనాలే అధికారులకు ముఖ్యమా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారు మరియు ప్రభుత్వ సలహాదారులు వెంటనే ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి. విద్యార్థినుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఉపాధ్యాయురాలిపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలి. ఒకవైపు ప్రభుత్వం బాలికల విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నా, ఇలాంటి ఘటనలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆశయాలకు గొడ్డలిపెట్టుగా మారుతున్నాయి. "కంచే చేను మేసినట్లు" అధికారులు నిందితులకు వత్తాసు పలికే ప్రయత్నం చేస్తే, అది మరింత ప్రజా ఆగ్రహానికి దారితీస్తుంది. కలెక్టర్ గారు స్వయంగా విచారణ చేపట్టి, బాధ్యురాలైన టీచర్ రజినీపై చర్యలు తీసుకోవడంతో పాటు, విచారణల పేరిట విద్యార్థులను వేధించే పద్ధతికి స్వస్తి పలికి, వారు పరీక్షలు ప్రశాంతంగా రాసేలా భరోసా కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలి.

### ఎమ్మార్వోకు అఖిలభారత ఐక్య రైతు సంఘం వినతి.

**బోధన్ జనవరి 21 (ప్రజాజ్యోతి)**

బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పూర్వ వైభవంతో పునర్నిర్మించి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎడపల్లి మండల ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ ఒకప్పుడు చెరుకు రైతులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. నైజాం సర్కారు కాలంలో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ బోధన్ డివిజన్?కు తీపి గుర్తింపునిచ్చిందని తెలిపారు. గత పాలకులు ఈ ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, గోకరాజు గంగరాజు వర్గానికి 49 శాతం వాటా ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం 51 శాతం మాత్రమే ఉంచారని విమర్శించారు. కొన్ని సంవత్సరాలు ప్రైవేటు యాజమాన్యం ఫ్యాక్టరీని నడిపినప్పటికీ, 2015లో లే ఆఫ్ ప్రకటించి ఫ్యాక్టరీని మూసివేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ తెలంగాణ వచ్చాక 100 రోజుల్లో ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా, పదేళ్లు గడిచినా అమలు కాలేదని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎన్నికల హామీల్లో భాగంగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని ప్రకటించినప్పటికీ, రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ఫ్యాక్టరీ మూతపడటంతో బోధన్ డివిజన్ రైతులకు తీపి బదులు చేదే మిగిలిందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకురావాలని, అందుకు తగిన బడ్జెట్ కేటాయించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టినడిపి నాగన్న, కాశ రవి, సుదర్శన్, హనుమాన్లు, గంగారెడ్డి కొండెంగల, గంగారెడ్డి, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

**కమ్మర్ పల్లి జనవరి 21,ప్రజా జ్యోతి**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఓం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ స్వామి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి స్వామి వారికి ప్రత్యేక పూజలు భక్తి సంకీర్తనలతో నిర్వహించారు. సంఘము అధ్యక్షులు చింత హన్మంతు, కార్యదర్శి బొడ్డు శంకర్, కోశాధికారి చింత హన్మంతు, మండల పద్మశాలి అధ్యక్షులు తిరుపతి, వీడీసీ అధ్యక్షులు రామస్వామి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో దోమల నివారణకు మలాథియన్ పిచికారీ ప్రారంభం



**నిజామాబాద్ రూరల్: జనవరి, 21 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో దోమల బెడదను నివారించేందుకు గ్రామ సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిరికొండ గ్రామంలో మలాథియన్ మందు పిచికారీని శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి వినీల్ తెలిపారు.గ్రామంలో దోమల వల్ల వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, డ్రెయిన్లు, నిల్వ నీరు ఉన్న ప్రదేశాల్లో ప్రత్యేకంగా మందు పిచికారీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ సమయంలో సహకరించి, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్రామ శోభన్, కారబర్ ప్రవీణ్, 5వ వార్డు మెంబర్ కనగందుల మురళి, స్థానిక నాయకులు అన్సర్, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొని పంచాయతీకి సహకారం అందించారు. గ్రామంలో దోమల నివారణ చర్యలు నిరంతరం కొనసాగిస్తామని పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

## సావేల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్న మంత్రి సీతక్క



మెండోరా: నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం పర్యటించారు మెండోరా మండలం లోని సావేల్ గ్రామం నుండి తడపాకల్ వాగు వరకు 2.15 కోట్ల తో చేపట్టనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత మంత్రి మాట్లాడుతూ సావేల్ గ్రామానికి పుష్కరాల వరకు ఘాటును ఏర్పాటు చేస్తామని, అలాగే గత సర్పంచ్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించారని అదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు,రాబోయే పుష్కరాల సందర్భంగా బాసర నుండి భద్రాచలం వరకు గల గోదావరి తీర ప్రాంతంలో అభివృద్ధి కి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, సావెల్ గ్రామ సర్పంచ్ కంచు లావణ్య, అధికారులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకి ఆహ్వాన పత్రిక అందించిన ఆలయకమిటి

**మెండోరా: జనవరి/21 (ప్రజా జ్యోతి)**

సావేల్ లోని బీటీ రోడ్డు పనులకి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్కకు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి 12 వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ మెండోరా ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ఉత్సవాల వివరాలను మంత్రి సీతక్కకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఉమేష్, విలాస్, ప్రవీణ్ ,శ్రీనివాస్, జీవన్ తదితరులు పాల్గొన్నారు

